2 లో

## సర్వ మానవాళి హితమే ప్రవక్త సందేశం

ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు





ప్రజా దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం । 17 । సెప్టెంబర్ । 2024 । పేజీలు : 10



# వెళ్లొస్తా.. మళ్లొస్తా..

- గంగమ్మ ఒడికి గణనాథుడు
- తొమ్మిది రోజుల పాటు పూజలు
- భజనలు, హోమాలు, అన్నదానాలు
- చివరి రోజు వైభవంగా నిమజ్జనం
- వేడుకలకు హాజరైన ప్రముఖులు
- వినాయకుడికి ఘనంగా వీడ్కోలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 16: తొమ్మది రోజుల పాటు నిత్య పూజలు అందుకున్న గణనాథుడు సోమవారం అశేషభక్తజనం ఘనంగా వీడ్కోలు పలికింది. జై బోలో గణేశ్ మహారాజ్‌కి జై.... గణపతి పప్పా మోరియా నినాదాలతో జలవనరుల్లో నిమజ్జనం చేశారు. నిమజ్జనం వేళ కోలాహలంగా మారింది. తరలి వస్తున్న గణనాథుల విగ్రహాలతో ఎటూ చూసినా ఆధ్యా త్మిక వాతావరణమే కనిపించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భక్తి భావం ఉప్పొంగేలా

మిగతా 2లో..



# వీరులారా... వందనం

- సాయుధ వీరులు ఈ ప్రాంత యోధులు
- నేలకొరిగిన వందలాది మంది యోధులు
- పోరు చరిత్రలో ఉమ్మడి జిల్లాది ప్రముఖ పాత్ర
- సాయుధ పోరాటానికి తలవంచిన నిరంకుశత్వం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 16, బాంచెన్ ... కాల్మొక్తా దొరా ... అన్న వారే భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఉమ్మడి జిల్లా తిరగబడింది. రజాకార్లను తరిమి కొట్టింది. నాడు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పల్లెలు వీరోచితంగా పోరాడాయి. నిజాం ప్రైవేట్ సైన్యం రజాకార్లు ఆగడాలు, దురాగాతాలకు ఎదురొడ్డాయి. నిజాం అల్లరి మూకలు గ్రామాల్లోకి చొరబడి అందినకాడికి దోచుకుపోయేవి. ఈ సమయంలో ఎవరైనా అడ్డు వస్తే వారిని చిత్రహింసలకు గురి చేసి దారుణంగా హతమర్చేవి. దీంతో నిజాం నిరంకుశ పాలనకు చరమ గీతం పాడడానికి ప్రజలు సాయుధ పోరాటం చేశారు. ఇందులో భాగంగా తుపాకీ పేల్చడం, కర్రసాము నేర్చుకుని కదనరంగం లోకి దిగి రజాకార్ల సైన్యాన్ని ఎదురించారు. ఈ

మిగతా 2లో..



# వెళ్లొస్తా....మళ్లొస్తా ....

మొదటి పేజీ తరువాయి..

శోభా యాత్ర నిర్వహించారు. శోభా యాత్ర శోభాయమానంగా సాగింది. యువత కేరింతలు, మహి ళల కోలాటాలు, చిన్నారుల ఆటా పాటలతో దారి పొడవునా ఆధ్యాత్మిక శోభ సంతరిం చుకుంది. డప్పుచప్పుళ్ల శోభాయాత్రను హోరెత్తించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతిష్ఠించిన వినాయక ప్రతిమలు తీరాన్ని ముద్దాడాయి. వెళ్తొస్తా... వచ్చే ఏడాది మళ్లొస్తానంటూ గణపతి గంగమ్మ ఒడికి పయనమయ్యాడు. బై బై సెలవంటూ ఘనంగా వీడ్కోలు పలికారు.

## సర్వ మానవాళి హితమే ప్రవక్త సందేశం

### ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

డోర్నకల్ సెప్టెంబర్ 16: మేజర్ న్యూస్ (సూర్య): మహమ్మద్ ప్రవక్త జన్నదినాన్నీ ముస్లింలుఈద్-ఏ-మిలాద్-ఉన్-నబీగా జరుపుకొంటారు. ఇస్లామిక్ క్యాలెండరు ప్రకారం మూడో నెల రబీ అల్-అవ్వల్ 12వ రోజున ముస్లింలు ఈ పర్వదినాన్ని గుర్తించి వేడుకలు నిర్వహిస్తారు.డోర్నకల్ పట్టణంలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి మహమ్మద్ ప్రవక్త ఆశయాలు కోనసాగించాలని సర్వ మానవాళి హితమే ఆయన ఆశయమని సందేశం తెలిపారు.మిలాద్ ఉన్ నబీ వేడుకలు సెప్టెంబరు 15 సాయంత్రం నుంచి ప్రారంభం కాగా సోమవారం సాయంత్రం ముగిశాయి.దీంతో జిల్లా వ్యాప్తంగా ముస్లింలు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన దుస్తులు ధరించి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ర్యాలీలు, సహపంక్తి భోజనాలు, అన్నదానంలు నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినంగా భావించే మీలాద్ ఉన్ నబి పండుగ. అల్లాహ్ తరువాత ముస్లింలు అత్యధికంగా గౌరవించేది మహమ్మద్ ప్రవక్తనే. అందుకే ఇస్లాంలో ఆయనకు అంత గౌరవం. ఆ ప్రవక్త అనుసరించిన జీవనశైలినే ముస్లింలు ఆచరిస్తుంటారు.ఇవాళ మీలాద్ ఉన్ నబి లేదా ఈద్ ఎ మీలాద్.ప్రవక్త మొహమ్మద్ జన్మదినాన్ని ముస్లింలు అందరూ జరుపుకోరు. కొందరే జరుపుకుంటారు. దీనికి కారణం లేకపోలేదు. ముస్లింలలో పుట్టినరోజు, వర్ధంతి వంటి కార్యక్రమాలు చేయకూడదని మహమ్మద్ ప్రవక్త సందేశముంది. మహమ్మద్ ప్రవక్తను తూచా తప్పకుండా ఆచరించేవాళ్లు పుట్టినరోజు వేడుకలు జరుపుకోరు. అదే విధంగా ఆయన పుట్టినరోజును కూడా జరపరు. ఇస్లాం ప్రకారం రెండే పర్వ దినాలు. ఒకటి రంజాన్. రెండవది బక్రీద్ అయితే ముస్లింలలో కొంతమంది మహమ్మద్ ప్రవక్తపై భక్తితో మీలాద్ ఉన్ నబి పండుగగా ఆయన జన్మదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



ములుగు, సూర్యా ప్రతినిధి సెప్టెంబర్ 16(మేజర్ న్యూస్): ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. సెప్టెంబర్ 17 న కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో జరగనున్న ప్రజా పాలన దినోత్సవ వేడుకల మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్17 ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని, గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిషరించాలని సూచించారు. ప్రజా పాలన దినోత్సవ వేడుకలు-2024 సందర్భంగా జరుగనున్న కార్యక్రమాల వివరాలను ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 10.00 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తారు. ఉదయం 10.10 నిమిషాలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క గౌరవ వందనం స్వీకరిస్తారు. ఉదయం10.15 నిమిషాలకు మంత్రి సీతక్క ప్రజా పాలన దినోత్సవం గురించి ప్రసంగిస్తారు. ఈ వేడుకలకు అధికారులు, ప్రజలు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు హాజరుకావాలని తెలిపారు.

# వీరులారా... వందనం

మొదటి పేజీ తరువాయి..

పోరాటంలో ఎందరో సామాన్యులు అమరులయ్యారు. ఈ క్రమంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నేటి 76 ఏళ్లు పూర్తయ్యాయి.

**నెలకొరిగిన వందలాది మంది యోధులు...**

1946 నుంచి 1948 వరకు వరంగల్ జిల్లాలో రజాకార్ల దురాగతాలు అంతులేకుండా పోయాయి. 1946 ఆగస్టు 11న సర్వదయ సంఘం సభ్యుడు బత్తిని మొగిలయ్య సహకారంతో వరంగల్ తూర్పు కోటలో త్రివర్ణ పతాకం ఎగుర వేశారు. జెండా వందనం అనంతరం నిర్వహించాల్సిన ఉద్యమ కార్యాచరణ గురించి చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో మతోన్మాద రజాకార్ల సైన్యం ఖాసీం షరీఫ్ ఆధ్వర్యంలో వారి పై దాడికి పాల్పడింది. ఇందులో బత్తి ని మొగిలయ్య సోదరుడు రామ స్వామికి గాయాలయ్యాయి. ఎంతో మంది క్షతగ్రాతులు అయ్యారు. విషయం తెలుసుకున్న మొగిలయ్య ఘటనాస్థలికి చేరుకుని రజాకార్ల సైన్యం పై పోరాడాడు. ఈ ఘటన లో రాజకార్లు బరిసెతో పోడవడంతో మొగిలయ్య అక్కడికక్కడే మృతి చెందారు. ఈలాంటి సంఘటనలు ఎన్నో చోటు చేసుకున్నాయి.

**తుపాకి పేల్చడం.... కర్రసాము**

మానుకోట తాలుకాలో 169 గ్రామాల్లో నిజాం వ్యతిరేక పోరు సాగింది. అయితే దళాల్లో చేరగానే ముందు కర్రసాము నేర్పించడం తప్పని సరిగా ఉండేది. రోజు మొత్తం పని చేసుకుంటూ రాత్రి రహస్య ప్రదేశాల్లో కర్ర సాము నేర్చుకునే వారు. పెరుమాండ్ల సంకీసకు చెందిన తుమ్మ వేషయ్య , కొత్తపల్లి కి చెందిన వల్ల భు కొమురెల్లి, నల్లా నర్సింహులు దళ కమాండర్ గా ఉండి వారి వారి ప్రాంతాల్లో దళాలకు కర్ర సాము నేర్పించే వారు. క్యాంపులు వేసి మెరికల్లాంటి వారిని ఎంపిక చేసుకొని వారికి శిక్షణ ఇచ్చి వారి ద్వారా గ్రామాల్లో యువకులను కూడగట్టుకుని



కర్రసాము నేర్పించేవారు.

**గుట్టలపై సాయుధ శిక్షణ...**

తెలంగాణ సాయుధ పోరాటంలో జనగామకు ప్రత్యేక స్థానం ఉంది. భూపోరాటంలో మొదలు సాయుధ పోరాటం విరమణ వరకు సాగిన ఉద్యమంలో ఈ ప్రాంతం కేంద్ర బిందువుగా మారింది. నిజాం సైన్యాన్ని ఎదుర్కొనేందుకు నాటి ఉద్యమకారులు ఇక్కడ నుంచే వ్యూహ రచనలకు పదును పెట్టారు. 1946 ప్రాంతంలో జనగామ మండలం వెంకిర్యాల అడివి కేశ్వాపూర్ శివారులోని గుట్ట పై సాయుధ శిక్షణ ఏర్పాటు చేశారు. ఎస్వీకే ప్రసాద్ , చకిలం యాదగిరి రావు నిర్వహణలో శిక్షణ ఇచ్చారు. ఇక వెంకిర్యాల అడవి కేశ్వాపూర్ గుట్టలు అటవీ ప్రాం తాన్ని కరీంనగర్, నిజామాబాద్ , మెదక్ , వరంగల్ జిల్లాలకు సెక్యూరిటీ జోన్గా సాయుధ పోరాట దళాలు ప్రకటించుకున్నాయి.



## లక్నవరం నైట్ క్యాంపింగ్ అభివృద్ధికి అడుగులు

**నైట్ క్యాంపింగ్ సైట్ ను పరిశీలించిన తెలంగాణ**

**పిసిసిఎఫ్ సువర్ణ, కాళేశ్వరం జోన్ సిసిఎఫ్ ప్రభాకర్**

గోవిందరావుపేట, సెప్టెంబర్ 16 (మేజర్ న్యూస్ సూర్య): జిల్లాలోనే ప్రముఖ పర్యాటక కేంద్రమైన లక్నవరంలో నైట్ క్యాంపింగ్ అభివృద్ధి చేసేందుకు అధికారులు సోమవారం సైట్ ను పరిశీలించారు. తెలంగాణ కంప పిసిసిఎఫ్ సిహెచ్ సువర్ణ, కాళేశ్వరం జోన్ సిసిఎఫ్ ప్రభాకర్ తో పాటు జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ సోమవారం నైట్ క్యాంపింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా నైట్ క్యాంపింగ్ లో అభివృద్ధి చేయవలసిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పసుర రేంజ్ అధికారిని మాధవి శీతల్, చల్వాయి సెక్షన్ అధికారి వేణుగోపాల్ రెడ్డి, లక్నవరం బీట్ అధికారి దీపులాల్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మకు శవ యాత్ర

**- కౌశిక్ రెడ్డి వ్యాఖ్యల పై భగ్గుమన్న కాంగ్రెస్ నేతలు**

**- నోరు అదుపులో పెట్టుకో**

**- లేకుంటే నియోజకవర్గంలో తిరగనివ్వం**



కమలాపూర్ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : హుజరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ కు శవయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నోటి దురుసుతనంతో ఎమ్మెల్యే పదవి హుందాతనాన్ని చిన్నతనం చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకుంటే హుజురాబాద్ నియోజకవర్గం లో ఎక్కడ తిరగనివ్వమని హెచ్చరించారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డిని ఎందుకు గెలిపించుకున్నామా అని ఆవేదన చెందుతున్నారని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన ఎవ్వరు కూడా హుజురాబాద్ నియోజకవర్గానికి ఒక్క మచ్చ కూడా తీసుకురాలేదని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిపించాలని చావు ముఖం పెట్టిన కౌశిక్ రెడ్డి గెలిచాక తన నిజస్వరూపాన్ని చూపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండేద్దుల నాగరాజు, పూసల గణేష్, తాళ్ల శ్రీధర్, వెల్తూరి రమేష్, మిల్కూరి రాజు, ప్రసాద్, శ్రీనివాస్, హబీబ్, చుక్కయ్య, సంపత్, శ్రీనివాస్, బుర్ర రవి, పవన్, సన్నీ, రాజేష్, సత్య, సత్యపాల్, సంపత్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# కలుషితం అవుతున్న మిషన్ భగీరథ నీరు

**విష జ్వరాలతో అల్లాడిపోతున్న జనం**

**చల్వాయి గ్రామంలో జాతీయ రహదారిపై నెలల తరబడి నీటి లీకేజీ**

**పట్టించుకొని మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది**

ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 16 (మేజర్ న్యూస్): గ్రామాలకు సరఫరా చేసే మిషన్ భగీరథ నీరు ప్రధాన పైప్ లేదు పగిలిపోయి పలుచోట్ల కలుషితం అవుతున్నాయి. దీంతో కలుషిత నీరు తాగి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో విష జ్వరాల వలయంలో ప్రజలు చిక్కుకొని విలవిలాడుతున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎంతగా శ్రమించినా వారి వైద్య బృందంతో క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్న విష జ్వరాల నుండి ప్రజలను పూర్తిస్థాయిలో తప్పించలేకపోతున్నారు. అయితే విష జ్వరాలకు,





ప్రజల అస్వస్థతకు కలుషితమైన మీరే కారణం అవుతున్నట్టు తెలుస్తుంది. ములుగు జిల్లా వ్యాప్తంగా గోవిందరావుపేట, వెంకటాపూర్, ములుగు మండలాలకు పాలంపేట నుండి మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతుంది. ఈ నీటిని ప్రజలు త్రాగునీటి అవసరాలకు ఉపయోగించుకుంటున్నారు. ఈ క్రమంలో మండలంలోని చల్వాయి గ్రామంలో జాతీయ రహదారిపైనే మిషన్ భగీరథ ప్రధాన పైపు పగిలిపోయి త్రాగునీరు కలుషితం అవుతుంది. నెలల తరబడి త్రాగునీరు కలుషితం అవుతున్న పట్టించుకున్న దాఖలాలు లేవు. మిషన్ భగీరథ గుత్తేదారు కానీ సంబంధిత అధికారులు కానీ సిబ్బంది కానీ ఇప్పటివరకు లీకేజీని అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యారు. దీంతో కలుషిత నీటితోనే ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి నీటి లీకేజీని అరికట్టాలని, కలుషితం లేకుండా స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు



## బొజ్జ గణపయ్యను నిమజ్జనానికి తరలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. అనంతరం నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవ రాత్రి ఉత్సవాలను భక్తులు యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటిస్తూ దిగ్విజయంగా జరుపుకున్నారని పేర్కొన్నారు. ఎలాంటి విఘ్నాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా 9 రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో దిగ్విజయంగా జరుపుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. రెండు రోజుల పాటు జరుగనున్న నిమజ్జన కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ లు ప్రదీప్, సంగీత్, క్యాంపు కార్యాలయ సిబ్బంది శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గీసుగొండ టూ శ్రీశైలం..



గీసుగొండ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గీసుగొండ మండలకేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ వీరగొని కవిత రాజ్ కుమార్ దంపతులు వారి ఇంటి గణేషుడిని గత 20 సంవత్సరాలుగా శ్రీశైలం లోని కృష్ణానదిలో నిమజ్జనం చేస్తున్నామని, భారీ కాన్వయ్ తో శ్రీశైలానికి వెళ్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ముంత రాజయ్య ,మాదాసి రాంబాబు,కోల ప్రదీప్,పొగాకు బిక్షపతి, దోనికెల నవీన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఊర రాజేశ్వరరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు



పరకాల రూరల్ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్: నడి కూడ మండల కేంద్రానికి చెందిన ఊర సంపత్ రావు. నడికుడ గ్రామ 'మాజీ సర్పంచ్' రవీందర్ రావు'.శ్రీనివాస్ రావు.ల తండ్రి ఊర రాజేశ్వరరావు .ప్రథమ వర్ధంతి వేడుకలలో నడి కూడ మండల బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొని రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు సుదాటి వెంకటేశ్వరరావు. తిప్పర్తి సాంబశివరెడ్డి. భీముడి నాగిరెడ్డి. మచ్చ రవీందర్. నడికుడ మండల మాజీ ఎంపీటీసీ సభ్యులు అప్పం చేరాలు. మరియు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వేలేరు మండలకో ఆర్డినేటర్ గా గోవింద సురేష్ నియామకం



వేలేరు సెప్టెంబర్ 16 సూర్య న్యూస్ : మండలంలోని మల్లికుదుర్ల గ్రామానికి చెందిన గోవింద సురేష్ బిఆర్ఎస్ పార్టీ కోసం చేస్తున్న సేవలను గుర్తించి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కో ఆర్డినేటర్ గా నియంచారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కోసం మరింత ఉత్సాహంగా పని చేస్తూ మండలం లో ఉన్న బీఆరెస్ పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానని తెలియజేసారు.నాకు అవకాశం కల్పించిన జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ,స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఆర్థిక సహాయం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు



ఇనుగుర్తి, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ కి చెందిన ఉపాధ్యాయుడు వెనన గండ్ల మురళి మోహన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న చిన్న నాగారం గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మురళి మోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం,రెండువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చేశారు.ఈ కార్యక్రమంలో చెడుపాక వెంకన్న,చెడుపాక యాకూబ్,చెడుపాక యాకయ్య ,చెడుపాక శేఖర్,చెడుపాక వెంకన్న,చెడుపాక రమేష్,చెడుపాక సంజీవ,మునిగంటి రమేష్,చెడుపాక రవి,చెడుపాక చిన్నయాకుబ్,మూరగుండ్ల సుమన్,అయినాల కిరణ్,చెడుపాక జంపయ్య, చెడుపాక సురేష్,మిట్ట గడుపుల యాకయ్య చెడుపాక శ్రీను,తాడూరి సంపత్,విజ్ఞాన్ హై స్కూల్ కరస్పాండెంట్ గంజి వీరేందర్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆరెపల్లి గణనాథుని దర్శించుకున్న ఎస్ఐ అశోక్



మొగుళ్ళ పెల్లి సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని ఆరేపల్లి వద్ద ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథున్ని మొగుల పల్లి ఎస్సై బి. అశోక్ ఆదివారం రాత్రి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులందరూ వినాయక విగ్రహం ప్రతిష్టించి అత్యంత భక్తి శ్రద్ధలతో నవరాత్రులు పూజలు నిర్వహించడం సంతోషకరమన్నారు. గణపతి ఉత్సవాల్లో భాగంగా అన్నదానం చేసిన సందర్భంగా వారిని అభినందించారు. వినాయక నిమజ్జనం ఎలాంటి అవాంఛిత సంఘటనలు చోటు చేసుకోకుండా , ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా స్నేహాభావంతో భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రంపిస రాజేందర్, రంపిస శ్రీనివాస్, పోతంగల్ జనార్ధన్, లాడే రాజేందర్, లోనే శివాజీ,మోటే శ్రీధర్, లడే రాజు, చెల్లోజు నరసింహ చారి, అయ్యగారు మృత్యుంజయలతో పాటు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జన వేడుకలు



రాయపర్తి సెప్టెంబర్ 16(మేజర్ న్యూస్ సూర్య): కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన వినాయకుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం వినాయకుని నిమజ్జనం వేడుకలను భక్తులు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు తొమ్మిది రోజులుగా వినాయకుడి మండపాలలో భక్తులతో పూజలు అందుకున్న గణనాథుడు సోమవారం సాయంత్రం భక్తులుగ్రామాల్లోని పురవీధుల గుండా భజన కీర్తనలు నృత్యాలు చేసుకుంటూ ఊరేగించారు ఆడపడుచులు కోలలతో కోలాటాలు వేస్తూపాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ అంగరంగ వైభవంగాఉత్సవాలలో పాల్గొన్నారు మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని విక్టరీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జనం వేడుకలను భక్తులు వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విక్టరీ యూత్ క్లబ్ సభ్యులు గిరుక సురేష్ చిడిమిళ్ళ అశోక్ రాజేందర్ జయశ్రీ మంగమ్మబిక్షపతి రాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు రాకుండా మినిట్ టు మినిట్ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించనున్న వేడుకలకు మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేశామని, అట్టి షెడ్యూల్ ప్రకారం వేడుకలు నిర్వహణ జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోదెం వీరయ్యను ప్రభుత్వం నియమించిందని తెలిపారు. ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథిచే జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఉదయం 9 గంటలకు ఐడిఓసి కార్యాలయానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

# కౌశిక్ రెడ్డి మాటలు తస్మాత్ జాగ్రత్త

### సీఎం రేవంత్ రెడ్డి పై మాట జారితే నాలుక కోస్తాం

### పిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్



వరంగల్ టౌన్ సెప్టెంబర్ 16 , మేజర్ న్యూస్: తాను కాంగ్రెస్ లో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి ఇంటికి వచ్చి తన కాళ్లు మొక్కాడంటూ అహంకారపు మాటలు మాట్లాడుతున్న కౌశిక్ రెడ్డి తస్మాత్ జాగ్రత్త .సీఎం రేవంత్ రెడ్డి పై మాట జారితే నాలుక కోస్తామని టీపీసీసీ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ అడుప మహేష్. ఘాటుగా స్పందించారు మాజీ సీఎం కేసీఆర్ కు కాపలా కుక్కలా ఉండే నీకు, ప్రజాదరణ కలిగిన సీఎం రేవంత్ రెడ్డి గారితో పోలిక.సీఎం రేవంత్ రెడ్డి పై తప్పుడు మాటలు మాట్లాడితే సహించేది లేదన్నారు సీఎం రేవంత్ రెడ్డిని వీధి రౌడీలా పోల్చిన కౌశిక్ రెడ్డి దొంగే దొంగ దొంగ అన్నట్లు ఉందన్నారు సీఎం రేవంత్ రెడ్డి ఒక్క పిలుపునిస్తే రేవంత్ రెడ్డి అభిమానులు ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నీ భరతం పడతారని మహేష్ హెచ్చరించారు.

# ఘనంగా గణపతి మహా అన్నదానం



కాజీపేట సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణంలోని 63వ డివిజన్ విద్యానగర్ లో గత 19 సంవత్సరాల నుండి లంబోదర యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాలని ఏర్పాటు చేస్తున్నారు. 2024 సంవత్సరంలో 18 ఫీట్ల మట్టి గణేశుడిని ఏర్పాటు చేశారు. గణపతి నవరాత్రులలో చివరిరోజు అయిన సోమావారం రోజున గణేష్ మండపం ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కజిపేట ఇన్స్పెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరిచే కమిటి సభ్యులు మహా గణపతి కి ప్రత్యేక పూజా నిర్వహింపజేశారు. అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమాన్ని కాజుపేట సిఐ ప్రారంభించారు. ఈ కార్యక్రమం నిఖిల్ అధ్యక్షతన మహేష్, మోహన్, పృథ్వి, పూజిత్, బాలాజీ, సల్మాన్, సాగర్, కళ్యాణ్, బి.ఎస్.కే, టీ. సాయి, భాను, రాహుల్, కార్తీక్, లోకేష్, వరికోల్ సాయి, పోలు సాయికుమార్, మనో, హరీష్, గణేష్, గణపతి దీక్షలు స్వీకరించి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.

# సర్వ మానవాళి హితమే ప్రవక్త సందేశం

### ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

డోర్నకల్ సెప్టెంబర్ 16: మేజర్ న్యూస్ (సూర్య): మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్నీ ముస్లింలుఈద్-ఏ-మిలాద్-ఉన్-నబీగా జరుపుకొంటారు. ఇస్లామిక్ క్యాలెండరు ప్రకారం మూడో నెల రబీ అల్-అవ్వల్ 12వ రోజున ముస్లింలు ఈ పర్వదినాన్ని గుర్తించి వేడుకలు నిర్వహిస్తారు.డోర్నకల్ పట్టణంలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి మహమ్మద్ ప్రవక్త ఆశయాలు కోనసాగించాలని సర్వ మానవాళి హితమే ఆయన ఆశయమని సందేశం తెలిపారు.మిలాద్ ఉన్ నబీ వేడుకలు సెప్టెంబరు 15 సాయంత్రం నుంచి ప్రారంభం కాగా సోమవారం సాయంత్రం ముగిశాయి.దీంతో జిల్లా వ్యాప్తంగా ముస్లింలు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన దుస్తులు ధరించి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ర్యాలీలు, సహపంక్తి భోజనాలు, అన్నదానంలు నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినంగా భావించే మీలాద్ ఉన్ నబి పండుగ. అల్లాహ్ తరువాత ముస్లింలు అత్యధికంగా గౌరవించేది మహమ్మద్ ప్రవక్తనే. అందుకే ఇస్లాంలో ఆయనకు అంత గౌరవం. ఆ ప్రవక్త అనుసరించిన జీవనశైలినే ముస్లింలు ఆచరిస్తుంటారు.ఇవాళ మీలాద్ ఉన్ నబి లేదా ఈద్ ఎ మీలాద్.ప్రవక్త మొహమ్మద్ జన్మదినాన్ని ముస్లింలు అందరూ జరుపుకోరు. కొందరే జరుపుకుంటారు. దీనికి కారణం లేకపోలేదు. ముస్లింలలో పుట్టినరోజు, వర్ధంతి వంటి కార్యక్రమాలు చేయకూడదని



మహమ్మద్ ప్రవక్త సందేశముంది. మహమ్మద్ ప్రవక్తను తూచా తప్పకుండా ఆచరించేవాళ్లు పుట్టినరోజు వేడుకలు జరుపుకోరు. అదే విధంగా ఆయన పుట్టినరోజును కూడా జరపరు. ఇస్లాం ప్రకారం రెండే పర్వ దినాలు. ఒకటి రంజాన్. రెండవది బక్రీద్ అయితే ముస్లింలలో కొంతమంది మహమ్మద్ ప్రవక్తపై భక్తితో మీలాద్ ఉన్ నబి పండుగగా ఆయన జన్మదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.

# కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్‌కి ఇవ్వోద్దు

### పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

### ఈనెల 18న చలో కలెక్టరేట్

### మాలోతు సాగర్ - సిఐటియు జిల్లా అధ్యక్షులు

గీసుగొండ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్(సూర్య): భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్ హెచ్చరించారు. సోమవారం గీసుగొండ మండల కేంద్రంలో బిల్డింగ్ కన్ స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా సిఐటి జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్ హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే బాధ్యతను ప్రైవేటు ఇన్సూరెన్స్ కు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నమని,కార్మిక శాఖ ద్వారా సంక్షేమ పథకాలను యదావిధిగా అమలు చేయాలని,కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈనెల 18వ తేదీన కలెక్టర్ కార్యక్రమంలో ధర్నా చేస్తామని సమస్యను పరిష్కరించకపోతే 23న చలో హైదరాబాద్ లేబర్ ఆఫీస్ కి కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని



కోరారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.ఓదెలు,గీసుగొండ మండల అధ్యక్షులు జి.రమేష్ మండల కన్వీనర్ టి.బ్రహ్మాచారి, మండల కోశాధికారి డి.రాజు, గుడిపాక కుమారస్వామి, గుండా రమేష్, గునికంటి కృష్ణ ,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# టీ షర్ట్ ఓపెనింగ్ చేసిన రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీ పాల్ రెడ్డి

### అచ్చ సుదర్శన్‌ను అభినందించిన

### పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి

పరకాల రూరల్ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పిఆర్టి యు జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం పి ఆర్ టి యు నడి కూడ మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులతో కూడిన టీ షరట్స్ నడి కూడా మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ తయారు చేయించడం జరిగింది. టీ షరట్స్ లను పిఆర్టి యు రాష్ట్ర సంఘం అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీ పాల్ రెడ్డి మాట్లాడుతూ సంఘంపై ఉన్న









అభిమానంతో టీ షర్ట్ తయారు చేయించిన అచ్చ సుదర్శన్ ను శ్రీపాల్ రెడ్డి అభినందించారు. అదేవిధంగా ప్రతి ఉపాధ్యాయుడు సంఘానికి విధేయుడుగా ఉండాలని, సంఘ అభివృద్ధికి కృషి చేయాలని, సంఘ కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, జనగామ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహిపాల్ రెడ్డి ఎల్లారెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గఫార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గొట్టేముక్కుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కోమల్ రెడ్డి, నడికుడ మండల శాఖ ప్రధాన కార్యదర్శి కటుకుజ్వల సతీష్, జిల్లా కార్యదర్శి శరత్ గౌడ్, పరకాల అధ్యక్షులు దగ్గు తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి గొల్ల రాజకుమార్, మాజీ పరకాల మండల అధ్యక్షుడు మోడెమ్ రాజేందర్ బాబు పాల్గొన్నారు.

# శ్వేతార్కలో మహా పూర్ణాహుతి

## శ్వేతార్క గణపతి స్వామివారికి

## నవరాత్రి ఉత్సవ మహా కళ్యాణం



కాజీపేట సెప్టెంబర్ 16 మెజర్ న్యూస్ (సూర్య): స్వయంభు శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో గత 16 రోజుల పాటుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నటువంటి గణపతి నవరాత్రి ఉత్సవ కళ్యాణోత్సవ వేడుకల తిధి వార నక్షత్ర యోగ కారణాల అనుసరించి ప్రతిరోజు వివిధ రీతుల్లో హోమా కార్యక్రమాల పూర్ణాహుతిని సోమవారం దేవాలయంలో పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ జోషి మల్లికార్జున శర్మ, గాజవాడ అనంతశర్మ, అయినవోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా దీక్ష స్వాముల నామస్మరణ మధ్య నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ ప్రతిరోజు వివిధ రీతిలో చేసినటువంటి హోమ కార్యక్రమా పూర్ణాహుతిని నేటితో సమాప్తి చేసుకోవడం జరిగింది. మన దేవాలయంలో ప్రతిరోజు 1000 మోదకాలతో హోమాన్ని కార్యక్రమం కూడా ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం మండపాస్తీత ఉద్వాసన పూజ, దేవాలయ సంప్రోక్షణ భక్తజన సంప్రోక్షణ దేవాలయంలో ఉన్నటువంటి అన్ని దేవత మూర్తులకు ఉపచారిక పూజ నిర్వహించుకొని సిద్ధి బుద్ధి సమేత శ్వేతార్క గణపతి స్వామి వారికి ఉత్సవాల మహా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకోవడం జరిగింది. అనంతరం కదంబ సేవ, మహారాజ దర్బార్ సేవ ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు, దేవాలయ సిబ్బంది, వేదమంత్రాలతో మహా ఆశీర్వచనం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది మేనేజర్ లక్క రవి, దుర్గం సుధీర్, పి ఆర్ ఓ మనీ, ఎలక్ట్రికల్ మేనేజర్ శ్రీనివాస్, శ్రీనివాస్ రావు, పద్మ, అరుణ్ రెడ్డి, కవిత, నాగలక్ష్మి, పాల్గొని భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మంగళవారం రోజున గణపతి దీక్ష స్వాముల ఇరుముడి కార్యక్రమం ఉంటుంది 108 రోజులు దీక్ష, మండల దీక్ష, అర్ధ మండల దీక్ష, షోడశ దీక్ష, ఏకాదశ దీక్ష, ప్రతి ఒక్కరు అభిషేక జ్యోతి దర్శనాన్ని చేసుకుని ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహిస్తారని దేవాలయానికి వచ్చి దీక్ష విరమణ తీసుకోవాల్సిందిగా తెలిపారు.

# ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్: వరంగల్ పట్టణం ఓ సిటీ ఎదురుగా గల ఐడిఓసి మైదానంలో ఈ నెల 17న నిర్వహించే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి రవీందర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పరిశీలించారు. సభా వేదిక వివిధ, సీటింగ్ తదితర ఏర్పాట్లను వారు పరిశీలించి ఎలాంటి లోటు పాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. జాతీయ పతాకం ఎగురవేయడానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరవుతారని కలెక్టర్ తెలిపారు. మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఖిలా వరంగల్ లోని అమరవీరుల స్తూపం వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను, మంత్రి ప్రారంభించే ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రిలో ఎస్ డి ఎఫ్ బ్లడ్ బ్యాంక్ కౌంటర్ ఏర్పాట్లను , పి ఎం ఎస్ ఎస్ వై ఆసుపత్రిలో డయాలసిస్ ఫెసిలిటీ సెంటర్ ను, బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జంక్షన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.



కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి తాసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బిగ్ సేల్ ఆఫ్ స్మాల్ థింగ్స్ సేల్ ఈవెంట్ ని ప్రారంభించిన ఫ్లిప్ కార్ట్



వరంగల్, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ : భారతదేశంలోని స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్ప్లేస్ అయిన ఫ్లిప్కార్ట్, ఫ్లిప్కార్ట్ యొక్క భారతదేశ వ్యాప్త కార్యక్రమాలలో భాగంగా భారతదేశంలోని తొమ్మిది ప్రధాన నగరాల్లో సెల్లర్ సదస్సులను విజయవంతంగా నిర్వహించింది, దాదాపు 1.4 మిలియన్లకు పైగా వ్యవస్థాపకులు మరియు విక్రేతలు వృద్ధి చెందడానికివారి వ్యాపార అవకాశాలను పెంచింది. ఆన్-గ్రౌండ్ సెల్లర్ కాంక్లేవ్లలో భాగంగా హైదరాబాద్, జైపూర్, సూరత్, ఢిల్లీ, ఆగ్రా, ముంబై, బెంగుళూరు, లూధియానా మరియు తిరుపూర్ నుండి 4,500 మంది విక్రేతలు పాల్గొన్నారు, స్థిరమైన మద్దతు మరియు తమ సాధికారత కోసం ఫ్లిప్కార్ట్ చేస్తున్న ప్రయత్నాలపై వారి నమ్మకాన్ని ఇది వెల్లడిస్తుంది.కస్టమర్ డిమాండ్, కొనుగోలు విధానాలు మరియు వృద్ధి-ఆధారిత ప్రణాళికలపై లోతైన పరిజ్ఞానం అందించడానికి ఈ సెషన్లు రూపొందించబడ్డాయి. ది బిగ్ బిలియన్ డేస్ యొక్క 11వ ఎడిషన్కు ముందు పండుగ డిమాండ్ను సమర్థవంతంగా తీర్చడానికి విక్రేతలను సరైన సాధనాలతో సన్నద్ధం చేయడానికి ఇది ఉద్దేశించబడింది. సెప్టెంబర్ 15, 2024న ప్రారంభం కానున్న 'బిగ్ సేల్ ఆఫ్ స్మాల్ థింగ్స్' సేల్ ఈవెంట్తో ఫ్లిప్కార్ట్ పండుగ కాలాన్ని ప్రారంభించింది. పండుగ సీజన్ ప్రారంభమైనందున, మార్కెట్ప్లేస్ విక్రేతలు అవసరమైన మరియు విలువైన వస్తువులనుబిగ్ బిలియన్ డేస్ లో భాగంగాప్లాట్ఫారమ్ పై ప్రదర్శిస్తారు . ఈ ఉత్పత్తులలో ఫ్యాషన్, అందం, గృహాలంకరణ, చిన్న ఎలక్ట్రానిక్స్ మరియు మరిన్నింటితో సహా అన్ని వర్గాల నుండి ఉంటాయి.బిగ్ బిలియన్ డేస్, ఈ పర్యావరణ వ్యవస్థలో అనేక ఉద్యోగ అవకాశాలను సృష్టించడానికి సిద్ధంగా ఉంది, మా మార్కెట్ ప్లేస్ ప్లాట్ఫారమ్లో విక్రేతలు సృష్టించిన అవకాశాలు మరియు ఉపాధి ద్వారా 1 లక్షకు పైగా కొత్త ఉద్యోగాలు మరియు మరిన్నింటిని సృష్టించనుందని అంచనా.ఫ్లిప్కార్ట్లోని మార్కెట్ప్లేస్ బిజినెస్ హెడ్ సకైత్ చౌదరి మాట్లాడుతూ, ఫ్లిప్కార్ట్లో, 1.4 మిలియన్లకు పైగా ఉన్న మా అమ్మకందారుల కమ్యూనిటీకి సాధికారత కల్పించడానికి మేము కట్టుబడి ఉన్నాము. భారత్ అంతటా జరిగిన ఆన్-గ్రౌండ్ సెల్లర్ కాన్క్లేవ్లలో 4,500 మందికి పైగా విక్రేతలు పాల్గొన్నారు. ది బిగ్ బిలియన్ డేస్ యొక్క 11వ ఎడిషన్లో వృద్ధి చెందడానికి విలువైన పరిజ్ఞానం మరియు వ్యూహాలను మేము వారికి అందిస్తున్నాము. మేము మరింత సమగ్రమైన మరియు వృద్ధి-ఆధారిత విక్రేత పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడానికి రేట్ కార్డ్ సరళీకరణ మరియు పరిశ్రమ-మొదటి విధాన మార్పులతో సహా అనేక కొత్త ప్రోగ్రామ్లను కూడా పరిచయం చేసాము...' అని అన్నారు. ఫ్లిప్కార్ట్ గ్రూప్లోని చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్తో సహా ఫ్లిప్కార్ట్లోని సీనియర్ లీడర్ల నుండి సకైత్ చౌదరి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ - మార్కెట్ప్లేస్, ఫ్లిప్కార్ట్; హేమంత్ బద్రీ, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు సప్లై చైన్, కస్టమర్ అనుభవం మరియు రీకామర్స్ హెడ్;జయంద్రన్ వేణుగోపాల్ఫ్లిప్కార్ట్చీఫ్ ప్రొడక్ట్ అండ్ టెక్నాలజీ ఆఫీసర్ ,సందీప్ కర్వా,వైస్ ప్రెసిడెంట్ మరియుప్రతీక్ శెట్టిఫ్లిప్కార్ట్ మార్కెటింగ్ మరియు మీడియా హెడ్ ఈసెల్లర్ కాన్క్లేవ్లలో పాల్గొనటం తో పాటుగావిలువైన పరిజ్ఞానం పంచుకున్నారు . పండుగ సీజన్లో అమ్మకందారులకు ఎదురుగా ఉన్న అద్భుతమైన అవకాశాలను వెల్లడించారు. ది బిగ్ బిలియన్ డేస్ సమయంలో విక్రేతల విజయాన్ని పెంచుకోవడానికి ఫ్లిప్కార్ట్ అధునాతన విశ్లేషణలు, జాబితాలు మరియు మరిన్నింటి ద్వారా విక్రేతలకు మద్దతు ఇస్తుంది.

# భక్తిశ్రద్ధలతో గణనాధునికి ప్రత్యేక పూజలు

### సిద్ధి వినాయక చివరి ఘట్టం నిమజ్జన పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్ దంపతులు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రం లోని ఆర్టీసీ కాలనీ లోని వెండి సిద్ధి గణపతి



నవరాత్రుల,ఉత్సవాల సందర్భంగా నిమజ్జన ఘట్టం అయినందున



భక్తిశ్రద్ధలతో గణనాధుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ దంపతులు. అనంతరం మార్వాడి బజార్ లోని శ్రీకృష్ణుని మందిరంలో గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ తొమ్మిది రోజులు



భక్తిశ్రద్ధలతో దేశంలోనే అతిపెద్ద పండగ అంగరంగ వైభవంగా జరుపుకునే ఈ యొక్క గణపతి దైవ పూజ కార్యక్రమంలో పాల్గొని, మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో, పశు సంపదతో కుటుంబాలు ఎప్పుడు చల్లగా ఉండాలని గణనాధుని, వేడుకున్నా నన్నారు, కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు భక్తులు తదితరులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## మాధవనగర్‌లో మహా అన్నదానం

### ప్రారంభించిన చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి



చెన్నారావుపేట సెప్టెంబర్ 16 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఎల్లాయగూడెం గ్రామం లోని మాధవనగర్ కాలనీలో అంబేద్కర్ యువజన సంఘౌ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద మహా అన్న దానం కార్యక్రమౌ నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిధిగా చెన్నరా వుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి పాల్గొని మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని వచ్చే రోజుల్లో అందరు గణపతి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషంగా ఉండాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మాజీ వార్డ్ సభ్యులు మంచాల సారయ్య, గణపతి విగ్రహాదాత జల్లె బాలకృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మంచాల సందీప్, సౌరపు సాంబరాజు, రూపిక బాబు, టేకుల బాబు, గడికొప్పుల సాంబయ్య, మంచాల అమరేష్, కాలేపాక ఎల్లస్వామి, రూపిక సుమన్, మంచాల రాఘవులు, సదిరం వినయ్, మగ్గిడి విష్ణు, పోతరాజు దిలీప్, గుర్రాల వీరేష్, టేకుల తరుణ్, మంచాల ప్రసన్న కుమార్, జై రామ్ హరినాద్, బషీపాక పున్నం, అర్జున్, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు టీ షర్టుల పంపిణీ



చెన్నారావుపేట సెప్టెంబర్ 16 (సూర్య మేజర్ న్యూస్): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమీనాబాద్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు డాక్టర్ బుర్రి ఉమా శంకర్ సోమవారం టీ షర్ట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సిద్ధన రమేష్, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, బుర్రి మోహన్, మురహరి విజయ్, చీర అశోక్, ఊరుగొండ వెంకన్న, పోతరాజు ఐలయ్య, కాట్ల తిరుపతి, మేడి సుధాకర్, నాంపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట నుండి చైతన్య యాత్రకు బయలుదేరిన ఉద్యమకారులు

చెన్నారావుపేట సెప్టెంబర్ 16 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయుటకు చెన్నారావుపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉద్యమకారులు నర్సంపేటకు అధికసంఖ్యలో బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడగాని రాజవీరులు మాట్లాడుతూ తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారు లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ళ స్థలం, డబుల్ బెడ్రూం, రూ.25 వేల పెన్షన్, హెల్త్ కార్డ్స్, గుర్తింపు కార్డ్స్, బస్ పాస్ లను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా జిల్లా ఇంచార్జి నర్మెట్ట యాదగిరి, గౌరవ అధ్యక్షుడు అంగోతు వీరాసింగ్, మండల అధ్యక్షులు ఉప్పునుతుల లింగమూర్తి, ఉపాధ్యక్షులు ఊడుగుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, శీలం రాజు, పుప్పాల రజిత, అశోక్, గణేష్, రాజ్ కుమార్, చంద్రు, పోశాలు, గడ్డం రాజు, శంకర్ లింగం, చక్రు నాయక్, యాకుబ్, కూస



సుదర్శన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది రోజులు విశేష పూజలు అందుకున్న గణనాథుడు

### లడ్డూ సొంతం చేసుకున్న మహేష్ విజయ రావు



కాజీపేట, సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) గ్రేటర్ వరం గల్ మున్సిపల్ పరిధి లోని కాజీపేట పట్టణం 63 డివిజన్ విద్యానగర్లో జై భారత్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక చవితి నవ రాత్రి ఉత్సవాల చివరి రోజు సోమవారం చివరి రోజు పూజ అనంతరం లడ్డు వేలంపాట వేయడం జరిగింది. ఈ లడ్డు వేలం పాటలో మంచిర్యాలకు చెందిన మహేష్ విజయరావు సంధ్య 11,116 రూపాయలకు సొంతం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడపు జనార్ధన్, గిరి, పడిదం మనోజ్, పంజాలా శ్రీను, గుడెపు శేఖర్, సారయ్య, బుంగ భాగ్య, సూర్య, గూడపు రేణు, సుధమల్ల సరోజన, పంజాల లావణ్య, ఇందిరా, గొర్రె ముచ్చు కీర్తి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్ధిక సహాయం

### బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు



పరకాల రూరల్ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్: నడికుడ మండలం ముస్తాలపల్లి గ్రామానికి చెందిన ర్యాగల సమ్మయ్య, పులిగిల్ల గ్రామానికి చెందిన అమ్మ సంతోష్, రాయపర్తి గ్రామానికి చెందిన ఓ బీసీ మోర్చా హనంకొండ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల శ్రీనివాస్ తండ్రి బాణాల రాజయ్య ఇటీవల మరణించడం జరిగింది. సమాచారం తెలుసుకున్న పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు మృతుల కుటుంబాలను పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి , ఉపాధ్యక్షులు చాలా ఇంద్రసేనారెడ్డి , మండల జనరల్ సెక్రెటరీ గోనెల కోటేశ్వర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల దివాకర్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మూతి మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మామిడాల బుచ్చిరెడ్డి మండల కార్యదర్శి బండి యాదగిరి , ఆకొండని రమేష్, సల్పాల సురేష్, మాచవేణి అశోక్, దయ్యాల లింగమూర్తి , డెంగు రఘు, భోజ కిషోర్ రెడ్డి, చిన్న రాజ్ కుమార్ అల్లే బాబా ఇనగల రమేష్ డెంగు శివ కృష్ణ కార్యకర్తలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితుల పక్షాన పోరాడుతాం అండగా ఉంటాం



**కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు లో భూమి కోల్పోయిన రైతులకు 200 గజాల ఇంటి స్థలం ,ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి**

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ,సీతక్క భూనిర్వాసితులకు న్యాయం చేయాలి**

**త్వరలో భూ నిర్వాసితులతో కమిటీ**

**పరకాల ఇంచార్జి - డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావ్**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు - డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి**



గీసుగొండ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు లో భూములు కోల్పోయిన రైతులకు అండగా ఉండి, వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయచందర్ రెడ్డి ,పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ కాళీప్రసాద్ రావు అన్నారు.సోమవారం గీసుగొండ,సంగెం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పైలాన్ వద్ద భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు భూరుగుల యుగంధర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది.సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయచందర్ రెడ్డి, బీజేపీ పరకాల ఇంచార్జి డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను మభ్యపెట్టి,అరచేతిలో వైకుంఠం చూపి టెక్స్ టైల్ పార్కు పేరుతో రైతుల వద్ద నుండి భూములు లాక్కున్నారని మండిపడ్డారు.ఇంటికో ఉద్యోగం, 100 గజాల ఇంటి స్థలం, డబుల్ బెడ్ రూమ్ పేరుతో రైతులకు ఆశ చూపి మోసంచేసి ,మొండి చేయి చూపారని ఆరోపించారు. బీజేపీ రైతుల పక్షాన గతంలో అఖిలపక్షం ఏర్పాటు చేసి ఉద్యమాలు ఏర్పాటు చేసిందని తెలిపారు.ఎకరానికి 9,95,000 ఇస్తామని చెప్పి ఇంకా పూర్తి స్థాయిలో రైతులకు డబ్బులు ఇవ్వలేదని ,గత ఎమ్మెల్యే కారణమని ఆరోపించారు.భూ నిర్వాసితుల సమస్యలను కలెక్టర్ దృష్టికి ,ఎమ్మెల్యే, మంత్రుల దృష్టికి తీసుకువెళ్తామని, సమస్య పరిష్కరించకపోతే రైతుల పక్షాన నిలబడి వారికి అండగా ఉంటూ పోరాటం చేస్తామని,భూ నిర్వాసితులతో కమిటీ వేసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. నెలరోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు వచ్చి ఇక్కడ పని చేస్తున్న వారికి,భూ నిర్వాసితులకు అండగా ఉంటామని, మోడల్ కాలనీగా చేసి గ్రామపంచాయతీ ఏర్పాటు చేస్తామని,హాస్పిటల్, పాఠశాల అన్ని ఏర్పాటు చేస్తామని మాయమాటలు చెప్పారని, ఇప్పటి వరకుఎలాంటి పనులు చేయలేదని అన్నారు.మీరు బీజేపీ పార్టీ హ...తమ సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే రేవూరి దగ్గరికి వెళ్ళగా మీరు బీజేపీ పార్టీ అని తమను కించపరిచి మాట్లాడారని అప్లికేషన్ పెట్టి వెళ్ళండి అంటూ, నిర్లక్ష్యంగా మాట్లాడారని భూనిర్వాసితులు యార వీరారెడ్డి,చీమలపాటి మా. దవ రావుడాక్టర్ విజయచందర్ రెడ్డి, డాక్టర్ కాళిప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ పరంగానే ఎమ్మెల్యే న్యాయం చేస్తారా అని రైతులు వారి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాన్ విక్రమ్, అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గటికొప్పుల రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి కొంగర రవికుమార్, జిల్లా కార్యదర్శులు, మోలుగురి శ్రీనివాస్, కూతురు రాజు, ఉపాధ్యక్షుడు పగడాల రాజకుమార్ ,అధికారా ప్రతినిధి సంబరాజు,బూర్గుల యుగేందర్, గడ్డమీది బాలరాజు,కక్కర్ల శ్రీనివాస్ ,చోక్కం శ్రీనివాస్, మోహన్,సంగెం మండల అధ్యక్షుడు బుట్టి కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి వెంకన్న, భూమి కోల్పోయి నష్ట పరిహారం అందని రైతులు,రైతు కూలీలు,నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## అక్కల్ చెడలో మహా అన్నదానం

చెన్నారావుపేట సెప్టెంబర్ 16 (సూర్య మేజర్ న్యూస్): గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అక్కల్ చెడ గ్రామంలో మహా అన్న దానం కార్యక్రమాన్ని ఎస్ఐ రాజేశ్ రెడ్డి ప్రారంభించారు. అక్కల్ చెడ గ్రామంలో నవయుగ యూత్ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నదానం(అన్న ప్రసాదం) కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్ఐ రాజేష్ రెడ్డి గణపతి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, ఉత్సవ కమిటీ నిర్వహకులు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉప సర్పంచ్ బానోతు వీరన్న నాయక్, కమిటీ సభ్యులు ఒంటరి అశోక్, పడిదం అనిల్, పెండ్యాల ఐలుమల్లు, పెండ్యాల నగేష్, పడిదం రాకేష్, సునీల్, హరికృష్ణ, పవన్, విజ్జు, విగ్రహ ధాత తూటి సాంబరావులు, ముత్యం రాములు, బోనగిరి స్వామి, లావుడ్య వెంకన్న, బాదావత్ వీరు నాయక్, ముత్యం భద్రయ్య, శివ, ఖయాజ్, శ్రీకాంత్, ప్రశాంత్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## రాజేశ్వరరావు ప్రథమ వర్ధంతి వేడుకలు

**హాజరైన మండల పంచాయతీ అధికారి చైతన్ రెడ్డి**



పరకాల రూరల్ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్: నడి కూడ మండల కేంద్రంలో ఊర రాజేశ్వరరావు ప్రధమ వర్ధంతి వేడుకలకు మండల పంచాయతీ అధికారి చైతన్ రెడ్డి హాజరై వారి కుమారుడు నడికుడ మండల మాజీ సర్పంచ్ రవీందర్ రావు తో కలిసి రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో నడి కూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్ ఫీల్ అసిస్టెంట్ నీరటి రాములు పాల్గొన్నారు.

## ప్రవక్త జయంతి సందర్భంగా వినాయక నిమజ్జనంలో మిఠాయి పంపిణీ



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య): ప్రపంచానికి శాంతి సందేశాన్ని బోధించిన మహమ్మద్ ప్రవక్త జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని 27వవార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్ ఆధ్వర్యంలో మతసామరస్యానికి శాంతికి చిహ్నంగా, వినాయక నిమజ్జన కార్యక్రమంలో మిఠాయి పంపిణీ కార్యక్రమాన్ని సోమవారంని ర్వహించారు. ఈ సందర్భంగా ఫరీద్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా శాంతికాముకుడు, హింస ప్రవృత్తిని వదలాలని, మానవులతో పాటు సకల జీవులను ప్రేమించాలని, అన్నం పెట్టాలని, పేదరికంలో ఉన్న వారికి తోచినంత సహాయం చేయాలని కేవలం మాటలే కాకుండా, బోధనలే కాకుండా, వాటన్నిటిని ఆచరించి ప్రపంచానికి సన్మార్గాన్ని, జీవన గమనాన్ని ప్రబోధించిన ప్రవక్త జన్మదిన సందర్భంగా, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ప్రబోధించిన మార్గంలో గమనం కొనసాగిస్తూ అందరూ సుఖశాంతులతో, వారి వారి జీవితాన్ని గడపాలని కోరుకున్నారు. అలాగే ప్రవక్త బోదనాలకు అనుగుణంగా మహమ్మద్ ఫరీద్ మతసామరస్యాన్ని, శాంతి ప్రేమను చాటలనే ఉద్దేశంతో వినాయక నిమజ్జనం సందర్భంగా మిఠాయి పంపిణీ కార్యక్రమం చేశారు. ఇటువంటి కార్యక్రమాన్ని ప్రవక్త బోధనలకు వారు చేసిన సేవకు అంకితమిచ్చారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ గౌస్, రఫిక్,జమీర్ గయాజ్, ఫయాజ్ మోహిసిన్, సమీర్,సయిద్, పాల్గొన్నారు.



## జిల్లా లో 2వ బహుమతిని గెలుచుకున్న హమారా హిందూస్థాన్ గణేశుడు



కాజీపేట సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) : వరంగల్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక ఉత్సవాలు వరంగల్ జిల్లా వ్యాప్తంగా 7,200 మండపాలలో నిర్వహించిన పోటీలో కాజీపేటలో ని హమారా హిందూస్థాన్ ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా నిర్వాహకులు పూర్తి భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న గణపతి నవాత్రులు కొరకు నిర్వాహకులు యేర్పాటు చేసిన గణేష్ మండపానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డిస్ట్రిక్ 2వ ప్రైజ్ దకిందని హమారా హిందుస్థాన్ సభ్యులు గర్వంగా తెలియజేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ హమార హిందుస్థాన్ ఆర్గనైజేషన్ లో అందరం అన్ని మతాల వాళ్ళం కలిసి మెలసి సోదర భావంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుటం అని, బాల గంగాధర తిలక్ ఆశయాలను ఆచరణలో భాగంగా భారతీయ ప్రజలలలో దేశభక్తి, జాతీయత ను పెంపొందిచటమే ప్రధాన ఉద్దేశం గా అన్ని మతాల వాళ్ళం కలిసి ప్రతి సంవత్సరము ఈ గణపతి నవరాత్రి ఉత్సవాలు నివహిస్తం అని తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



నెక్కొండ సెప్టెంబర్ 16: జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వర్కల పరుశములు,ముడుసు నర్సయ్య కోరారు. వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ ను ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ పక్షాన మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి సృజన్ తేజ , ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా సహధ్యక్షులు పుల్ల సుధాకర్ , జిల్లా ఉపాధ్యక్షులు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎస్టి ఎస్సి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను డీఈవో దృష్టికి తీసుకెళ్లారు.

# నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు

**నగర మేయర్ గుండు సుధారాణి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి నిమజ్జన వేడుకలు ప్రారంభించిన మేయర్**



వరంగల్, సెప్టెంబర్ 16 , మేజర్ న్యూస్: నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా పరిధి చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద జిల్లా కలెక్టర్ డా సత్య శారద, బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే లతో కలిసి వినాయక నిమజ్జన వేడుకలను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా 23 చెరువుల్లో నిమజ్జనం వేడుకల కోసం క్రేన్ల ను ఏర్పాటు చేయడం జరిగిందని, సుమారు కోటి రూపాయలు వెచ్చించి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా మంత్రుల సహకారం తో జి డబ్ల్యూ ఎం సి తోపాటు రెవిన్యూ ఇరిగేషన్ పోలీస్ విభాగాలను సమన్వయం చేస్తూ హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లతో పాటు బల్దియా కమిషనర్ లు నిమజ్జనం కోసం విస్తృత ఏర్పాటు చేశామని, నగరమంతా శోభాయ మానంగా నిమజ్జనం వేడుకలకు ముస్తాబు కావడం జరిగిందని చెప్పారు. మంగళ వారం సాయంత్రం వరకు సుమారుగా 6 వేల విగ్రహాలు నిమజ్జనం జరిగే అవకాశం ఉందని మట్టి ప్రతిమలను ప్రతిష్టించాలని ప్రజలకు ఇప్పటికే అవగాహన కల్పించామని తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పిసిబి) నుండి మంత్రి ద్వారా మట్టి ప్రతిమలను అందజేశారని వాటిని జీ డబ్ల్యూ ఎం సి ద్వారా అందజేశామని భవిష్యత్తులో మట్టి విగ్రహాలు ప్రతిష్టించేలా చేయడం ద్వారా చెరువులు కలుషితం కాకుండా చూడవచ్చని భక్తులను కోరడం జరిగిందన్నారు. నిమజ్జన అనంతరం చెరువుల్లో వినాయక ప్రతిమల అవశేషాలు తొలగించడం బల్దియా కు ఛాలెంజ్ లాంటిదని వాటిని కూడా తొలగించడం జరుగుతుందని చెప్పారు. బతుకమ్మ వేడుకలు ఉంటాయని ఈ పండుగలు పూర్తి అయిన తర్వాత యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని చెరువుల్లో పూడిక తీత చేపట్టి శుభ్రం చేయడం జరుగుతుందని నీటి నిల్వలు ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే గజ ఈతగాళ్ల తో పాటు డి ఆర్ ఎఫ్ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లా పరిధి లో 9 ప్రధాన చెరువుల్లో నీటి నిల్వలు అధికం గా ఉన్నందున జీ డబ్ల్యూ ఎం సి కి చెందిన డి ఆర్ ఎఫ్ సిబ్బంది తో పాటు 59 మంది గజ ఈత గాళ్ళను, ఫిషరీస్, ఇరిగేషన్, పోలీసు, రెవెన్యూ , బల్దియా అధికారుల తో పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని మంగళవారం ఉదయం వరకు నిమజ్జనాలు కొనసాగే అవకాశం ఉందని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం లో కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి, సి ఏం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ , ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర , ఈ ఈ లు మహేందర్ శ్రీనివాస్ తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా వినాయక నిమజ్జనం మహోత్సవం



పరకాల, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్: పరకాల పట్టణంలోని పిట్టలవాడలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం వినాయక నిమజ్జన వేడుకలు మున్నూరు సంఘం నేతలు , భక్తులు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలతో సందడి నెలకొనగా మహిళలు కోలాటాలు, డప్పు వాయిద్యాలతో, బోనాలతో భారీ ఊరేగింపుతో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు పిట్ట రవీందర్, రఘు, రమణ, కిషోర్, సునీల్, రాజమౌళి, మహిళలు , భక్తులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, SWAPANASREE YELLENKI, D/o. Lingamoorthi Yellenki, Dob: 08-03-1981, R/o. H.No. 3-339, Main Road, Parkal, Dist: Warangal Hanumakonda- 506164, T.S., Changed My name as **YERRA SWAPNA SRI**

# చనిపోయిన మొక్కల స్థానంలో రీ ప్లాంటేషన్ చేయాలి

## ఎంపీడీవో అనుముల విజయశ్రీ

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్16,మేజర్ న్యూస్(సూర్య): గతంలో నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో రీ ప్లాంటేషన్ చేయాలనిఎంపీడివో అనుముల విజయశ్రీ అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో బాగంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని గ్రామాలలో 1ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 వరకు జరిగిన పనులపై 6 సెప్టెంబర్ 2024 నుంచి 16 వరకు జరిగిన సామాజిక తనిఖీలో భాగంగా





గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని ఎప్పటికప్పుడు మస్టర్ లో వారి హాజరు వారి సంతకం తీసుకోవాలని ఫీల్ అసిస్టెంట్లకు సూచించారు.మస్టర్ లో తప్పులు దొర్లకుండా చూసుకోవాలని వాటిని టీఏలు పంచాయతి కార్యదర్శులు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీవో ప్రేమయ్య,ఈజీఎస్ ఇంజనీర్ సింగపురం కిరణ్, పంచాయతి కార్యదర్శులు చుక్క లింగయ్య, ఏదునూరి సత్యనారాయణ,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,మంజుల టెక్నికల్ అసిస్టెంట్ జాంబ,ఫీల్ అసిస్టెంట్ రాజయ్య,జీపీ సిబ్బంది రవి,స్వామి తదితరులు పాల్గొన్నారు.



## గణపతి చివరి రోజు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

### గణపతి లడ్డూను యెత్తు కున్న ఝూన్సీ రెడ్డి



తొర్రూరు సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించినటువంటి గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు సందర్భంగా పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని రాజరామ్మోహన్ రెడ్డి దంపతులు, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో పట్టణ.మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమా రాజశేఖర్ మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య కౌన్సిలర్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా యువజన సంఘం నాయకు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇండియన్ యూత్ ఆధ్వర్యంలో ఎస్ఐకి సన్మానం



చెన్నారావుపేట సెప్టెంబర్ 16 (సూర్య మేజర్ న్యూస్): న్యూ ఇండియన్ యూత్ ఆధ్వర్యంలో చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. చెన్నారావుపేట గ్రామంలోని ఆర్టీజియన్ కాంప్లెక్స్ (బీసీ కాలని) గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా న్యూ ఇండియన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు వనపర్తి శోభన్ కుమార్, కుండె సురేష్, వజ్జంతి రాజు, నాగరాజు, అఖిల్, వనపర్తి దీక్షిత్, మనుదీప్, చరణ్, రిషి, కానిస్టేబుల్ క్రాంతి కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

## అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్ఐ రమేష్ బాబు

### గణేష నిమజ్జనంలోప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి



నెల్లికుదురు సెప్టెంబర్ 16మేజర్ న్యూస్ (సూర్య): గణేశ నవరాత్రులుపురస్కరించుకొని గణేశ నిమజ్జనంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వకుండాప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలనిఎస్ ఐ సి హెచ్ రమేష్ బాబు అన్నారు.సోమవారం మండలంలోని మునిగలవీడు గ్రామంలో గణనాథునీ మండపం వద్ద మర్రి గడ్డ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాఅన్నప్రసాద కార్యక్రమాన్నిఎస్ ఐ సి హెచ్ రమేష్ బాబుప్రారంభించారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూగణేష్ నిమజ్జనంలోప్రతి ఒక్కరు అప్రమత్తంగా వ్యవహరించాలని,ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలోరాజు యాదవ్,పాపన్న,అచ్చ శ్రీను, వీరస్వామి,వినోద్ కుమార్,సతీష్ యాదవ్,రాస సతీష్,ఉప్పన్న,బీరయ్య,యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూరు సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు మున్సిపల్ పరిధి లోని పెద్ద చెరువు వద్ద ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ను పాలకుర్తి ఏం ఎల్ ఏ యశస్వినీ రెడ్డి పరి శీ లించి ప్రజా ప్రతినిధుల కు అధికారుల కు పోలీసులకు ఆమె పలు కీలక సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు చైర్మన్ రామచంద్రయ్య వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి కౌన్సిలర్ లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గణనాథుల దసమ దివసే ఉద్వాసన



తొర్రూరు సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు పెద్ద చెరువులో సోమవారం గణపతి నవ రాత్రులు జరుపు కోని దశమ దివసే ఉద్వాసన సందర్భం గా తొర్రూరు ప్రధాన అర్చకు లు లక్ష్మనాచార్యులు నిమజ్జనం కార్యక్రమం లో పాల్గొనే తొర్రూరు మున్సిపల్ పాలక సంగం నియమించిన సిబ్బందినీ సన్మానించి అందరికి ఆ గణపతిఆశీస్సులు అందరిపై ఉండాలని కోరు కున్నానని తెలియజేసినారు.

## గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కుడా చైర్మన్



గీసుగొండ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య)16వ డివిజన్ ధర్మారం గ్రామంలోని గణనాథుని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో ప్రజలతో మమేకమవుతూ వడ్డించారు.ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ అధ్యక్షులు దుపాకి సంతోష్ కుమార్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఓజోన్ దినోత్సవం



### వినియోగదారుల ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

చెన్నారావుపేట సెప్టెంబర్ 16 (సూర్య మేజర్ న్యూస్):చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల పాఠశాల, కస్తూర్బా పాఠశాలలో రాష్ట్ర, జిల్లా వినియోగదారుల ఫోరం ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్యాట్ కో అధ్యక్షుడు డాక్టర్ రతన్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ భూమి పై ఉన్న వాతావరణాన్ని కాపాడే ఓజోన్ పొర దెబ్బతింటే సూర్యుని నుండి వచ్చే విషపూరితమైన అతినీల లోహిత కిరణాలు నేరుగా ప్రత్యక్షంగా భూమిపై ఉండే మానవులు, పశుపక్ష్యాదులు, సముద్ర జీవులపై పడడం వలన చర్మ క్యాన్సర్లు, కంటి చూపు తగ్గడం ,రోగనిరోధక శక్తి తగ్గడం సంతానోత్పత్తి తగ్గడం, వృక్షాలకు ఎదుగుదల లేక పోవడం జరుగుతుందన్నారు.ఇక వాతావరణంలో మార్పులు జరిగి అతివృష్టి అనావృష్టి, వరదలు, ముంపులు జరగడమే గాక భూమి వేడెక్కి ధ్రువ ప్రాంతాల్లోని మంచు పర్వతాలు కరగడం నీటితో భూమి కుంచించుకు పోవడం జరుగుతుందని అన్నారు.కాబట్టి మానవులు విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి క్లోరో ఫ్లోరో కార్బన్లను , మిథేన్ లాంటి విషపూరిత వాయువులు విడుదల చేసే ఏసీలు, ఫ్రిడ్జ్ లు వాడకుండా శిలాజ ఇంధనాలు ఐన బొగ్గ పెట్రోల్ తో నడిచే వాహనాలు తక్కువగా ఉపయోగించుకొని సహజ సిద్ధమైన ప్రకృతిని కాపాడి వాతావరణాన్ని జీవులను మానవజాతిని కపాడు కోవాలని కోరారు.అనంతరం జాగృతి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఈగ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రకృతి ప్రక్రోపిస్తే ఎంతటి ప్రాలయమైనా జరుగుతుందని దానికి మొన్ననే మేడారం తాడ్వాయి అడవుల్లో టోర్నోడో సుడి గాలులతో 50వేల మహా వృక్షాలు ధ్వంసమైన దుర్ఘటన మరిచి పోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగ దారుల ఫోరం అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్, సిద్ధార్థ గురుకుల వ్యవస్థాపకులు కంది గోపాల్ రెడ్డి, విజిలెన్స్ కమిటీ మెంబర్లు మైస వసంత, నాగెల్లి సారంగం, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, కుమార స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

### కాంగ్రెస్ మండల శాఖ పిలుపు

భీమదేవరపల్లి సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డీసిసి కార్యదర్శి కొలుగూరి రాజు మాట్లాడుతూ సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహించుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా మరియు మండల కేంద్రాలలో గ్రామస్థాయిలో ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని అదేవిధంగా 9 నెలల కాలంలో ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించిందని గత కొద్ది రోజుల క్రితం రైతు రుణమాఫీ రూపేనా ఈ మండలానికి చెందిన రైతులకు 7601 మంది కి 656948674 రుణమాఫీని అందించారని కళ్యాణ లక్ష్మి రూపేనా 9 నెలల కాలంలో 177 మందికి 17720532 రూపాయలు అందించారని ప్రజా పాలనలో భాగంగా 200 యూనిట్ల ఉచిత కరెంటు 4600 మందికి మండలంలో అందించారని అదేవిధంగా మహిళా సోదరీమణులకు ప్రభుత్వం ఏర్పడిన 15 రోజులలో ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించారని స్వశక్తి గ్రూప్ మహిళలకు



శ్రీనిధి క్రింద ఐదు కోట్ల రూపాయలు అందించామని బ్యాంకు లింకేజీ ద్వారా 43 కోట్ల రూపాయలను అందించినట్లు తెలిపారు.ప్రభుత్వం ఏదైతే సంక్షేమ అభివృద్ధి విషయంలో ఇచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వాల పనితీరు కంటే మెరుగైన పాలనను అందించడంలో ముందు ఉంటుందని సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదరి రవీందర్ మాచర్ల సదానందం పొన్నాల మురళి గజ్జల సురేష్ బొల్లంపల్లి ప్రకాష్ దొంతరబోయిన రవీందర్ తాళ్లపల్లి ప్రవీణ్ గౌడ్ సాతూరి జేమ్స్ చాగంటి వెంకటేశ్వర్లు బొలిశెట్టి కొమురయ్య సట్ల మధు గౌడ్ ఎలుకపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి సభ్యత్వాలు నమోదు చేయాలి

కాటారం, సెప్టెంబర్ 16, మేజర్ సూర్య న్యూస్: బూత్ స్థాయిలో 40 శాతం బిజెపి సభ్యత్వాలు నమోదు చేయాలని కాటారం మండల బిజెపి అధ్యక్షులు బండ మల్లారెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం దామరకుంట గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదేశంలోని ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని ప్రధానమంత్రి మోడీ చే పట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులు అవుతున్నారని, ఎన్నో ఏళ్లగా కొంతమంది పడుతున్న బాదల విముక్తి కోసం కొత్త చట్టాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు . కాటారం మండలంలో 4000 సభ్యత్వాలు చేయాలని మండల కమిటీ నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రతి గ్రామంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తోడే శ్రీనివాస్ రెడ్డి, కేతిరి రాజు, అయిత వీరారెడ్డి, కే పర్వతాలు, బి లక్ష్మణ్, పి రాజు, సంపత్, రాయమల్లు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు...

# కౌశిక్ రెడ్డి తస్మాత్ జాగ్రత్త !

### సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక కోస్తాం

### మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్



గీసుగొండ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): కుటుంబాన్ని స్వార్థ రాజకీయాలకు వాడుకొని తను ఎంఎల్ఏ గా విడిపోతే ఆత్మహత్య చేసుకుంటామని ప్రజలను మభ్యపెట్టి గెలిచిన కౌశిక్ రెడ్డి తెలంగాణ ప్రజానీకానికి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్నసిఎం రేవంత్ రెడ్డి పై అహంకారపు మాటలు మాట్లాడుతున్న కౌశిక్ రెడ్డి తస్మాత్ జాగ్రత్త అంటూ గీసుగొండ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సంధర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి పై మాట జారితే నాలుక కోస్తామని హెచ్చరించారు.మాజీ సీఎం కేసీఆర్ కు కాపలా కుక్కలా ఉండే నీకు, ప్రజాదరణ కలిగిన సీఎం రేవంత్ రెడ్డి నీ విమర్శించే స్థాయి కాదన్నారు. రేవంత్ రెడ్డి ఒక్క పిలుపునిస్తే ఆయన అభిమానులు ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నీ భరతం పడతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.




# జనగామలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం

### మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16 (మేజర్ న్యూస్) జనగామ మున్సిపాలిటీ పరిధిలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛతాహి సేవ 2024 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వివిధ స్థాయి అధికారులతో ఆయన ఈ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతపై ప్రతిజ్ఞ, గడపగడపకు అవగాహన, ప్రతి వార్డులో వార్డు సభ, ముఖ్య కూడలిలో మానవహారం, సెల్ఫీ పాయింట్, విద్యార్థినీ విద్యార్థులకు స్వచ్ఛభారత్ పై పోటీలు, పట్టణ ప్రజల అందరితో కలిపి స్వచ్ఛతరన్, డంపింగ్ యాలను గుర్తించడం తదితర కార్యక్రమాలను కచ్చితంగా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ- సర్వేక్షన్ కింద ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. స్వభావ్ స్వచ్ఛత-సంస్కార స్వచ్ఛత పేరుతో జనగామ పురపాలిక ప్రాంతంలో ఈ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. జనగాం లోని ప్రతి వీధిలో పరిశుభ్రత, స్వచ్ఛత, తడి చెత్త పొడి చెత్త తదితర అవగాహన కల్పించి ప్రజలకు అంటు రోగాలు ప్రబలకుండా ఉండటమే ధ్యేయంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ మహిపాల్, సానిటరీ ఇన్స్పెక్టర్ గోపయ్య, మున్సిపాలిటీ మేనేజర్ రాములు, సానిటరి జవాన్లు, మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్ వార్డు అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నిమజ్జన నియమాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### దంతాలపల్లి ఎస్ఐ పిల్లల రాజు



దంతాలపల్లి సెప్టెంబర్16(సూర్య మేజర్ న్యూస్): గణేష్ ఉత్సవాల నిర్వహిస్తున్న కమిటీలకు మరి యు కమిటీ సభ్యులకు మరియు ప్రజలు నిమజ్జన నియమాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని దంతాలపల్లి ఎస్ ఐ పిల్లల రాజు అన్నారు, సోమావారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఆయాన మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాలలో గణేష్ నిమజ్జనం చేసే కమిటీలు శోభాయమాన యాత్ర నిర్వహించువారు,సూచనలు తప్పునిసరిగా పాటించాలి లేనిచో వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోగలమనిఅన్నారు,ముక్యంగా,శోభాయమన యాత్రలో డీజె,సౌండ్ బాక్స్ లను ఉపయోగించరాదని అన్నారు,ఇలా ఉపయోగించిన సౌండ్ బాక్సును సీజ్ చేయడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని అన్నారు,అంతే కాక,శోభాయమాన యాత్రలో ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు మరియు కమిటీ సభ్యులు బాధ్యత వహించలని,విద్యుత్ తీగలను మరియు వచ్చే పోయే వాహనాలను గమనించుకుంటూ యాత్రను నిర్వహించవలెనని,శోభాయమన యాత్రలో అశ్లీల నృత్యాలు గానీ మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను గాని అట్టి పాటలు గాని ప్రదర్శించకూడదని,శోభాయామన యాత్రలో బాణాసంచా కాల్చుట పూర్తిగా నిషేధం.